COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : 23 ఏప్రిల్, 2020.

**ఏజెన్సీలో పూర్వపు రిజర్వేషన్లు కొనసాగాలి**
**ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేయాలి.**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో షెడ్యూల్ ప్రాంతాల్లోని పాఠశాలల్లో టీచింగ్ పోస్టుల్లో గిరిజనులకు 100% రిజర్వేషన్లు అమలు చేయడం చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు తుర్పునివ్వడం దురదృష్టకరం. 50% రిజర్వేషన్లే ఉండాలని చెప్పింది. గిరిజనులకు 100% రిజర్వేషన్లు కల్పించాలని ఉన్న జి.వోను సవాలు చేస్తూ చేబ్రోలు లీలా ప్రసాదరావు పిటీషన్‌పై విచారణ జరిపిన 5గురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించారు. 50 శాతానికి మించరాదని పాత తీర్పును ఉదహరించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కూడా 50 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు జరపాలని పేర్కొనడం గిరిజనులకు తీరని అన్యాయం చేయడమే. రాజ్యాంగం, 5వ షెడ్యూల్‌లో 1/70 రెగ్యులేషన్ ప్రకారం గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులకు భూములు, ఇతర ఆస్తులు పొందేదానికి అవకాశం లేదు. ఈ రీత్యానే నూటికి నూరు శాతం గిరిజనులకు పాఠశాల టీచింగ్ పోస్టుల్లో రిజర్వేషన్ గతంలో కల్పించబడింది. ఈ రీత్యా ఇది అన్ని విధాలా చట్టబద్ధం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఉమ్మడి రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో పాఠశాలల్లో టీచింగ్ పోస్టుల్లో 100% రిజర్వేషన్లు అమలు చేయాలని నాటి ప్రభుత్వ ఇచ్చిన జి.వో.కు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నది. గిరిజన ప్రాంతాల్లో కాంట్రాక్టు ఉద్యోగుల పేరుతో నూటికి 70–80% పోస్టుల్లో గిరిజనేతరులు చొరబడుతున్న నేపథ్యంలో, గిరిజన ప్రయోజనాలరీత్యా ప్రాథమిక విద్యలో జి.వో.నెం.3 అమలులోకి వచ్చింది. ఇటీవల కాలంలో గిరిజన ప్రాంతాల్లో 4వ తరగతి ఉద్యోగాలకు కూడా కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో గిరిజనేతరులే పొందుతున్నారు. ఒక్క విద్యా రంగంలోనేగాక అన్ని డిపార్టుమెంటుల్లో గిరిజనేతరులే చొరబడుతున్నారు. ఈ నేపథ్యంలో గిరిజన ప్రయోజనాల్ని కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పేనుమల్లి/మధు)**
రాష్ట్ర కార్యదర్శి